క్లుప్తంగా

ఘనంగా చండీయాగం

గౌతంనగర్: వాణీనగర్‌లోని విజయ వినాయక ఆలయంలో చండీయాగాన్ని వైభవంగా నిర్వహిస్తున్నారు. ప్రత్యేక పూజలు, సుదర్శన హోమాన్ని శుక్రవారం నిర్వహించారు. యాగం 7వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. ప్రతిరోజూ అన్నదానం ఉంటుందని తెలిపారు.

అష్టలక్ష్మి యాగానికి వితరణ



పూజా సామాగ్రిని అందజేస్తున్న రాజాశ్రీనివాసనగర్ కాలనీవాసులు

గౌతంనగర్: మౌలాలి హెచ్‌బీ కాలనీ ఫేస్-1 ఆనంద్‌నగర్ కాలనీలోని గ్రౌండ్‌లో శనివారం నుంచి జరగనున్న అష్టలక్ష్మి యాగానికి గౌతం నగర్ డివిజన్ రాజాశ్రీనివాసనగర్‌కు చెందిన దాతలు తటవర్మ రాజశేఖర్, ప్రశాంతి, నీలిమ, కృష్ణకిషోర్ మిత్ర బృందం సభ్యులు పూజా సామాగ్రిని శుక్రవారం అందజేశారు. వెంకట నగేష్, మోహనలక్ష్మి, ఏడుకొండలు, ప్రకాశ్ రావు తదితరులు ఉన్నారు.

జ్యోతినగర్ కాలనీలో కుక్కల బెడద

బోడుప్పల్: బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలోని జ్యోతినగర్ కాలనీలో కుక్కల బెడద తీవ్రంగా ఉంది. గుంపులుగా తిరుగుతూ కాలనీవాసులకు కంటిపై కునుకు లేకుండా చేస్తున్నాయి. పగలు, రాత్రి అనే తేడా లేకుండా బయటకు రావాలంటే పిల్లలు, పెద్దలు భయపడుతున్నట్లు కాలనీవాసులు పేర్కొంటున్నారు. తమను కుక్కల నుంచి కాపాడాలంటూ కాలనీవాసులు అధికారులను, పాలకవర్గాన్ని కోరుతున్నారు.

సమస్యలను పరిష్కరించాలని వినతి

హబ్సిగూడ: హబ్సిగూడ డివిజన్ నందనవనం కాలనీలో వీధి దీపాలు, డ్రైనేజీ మ్యాన్‌హోల్స్‌తో పాటు పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కాలనీవాసులు రత్నాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం హబ్సిగూడలో ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కాలనీవాసులు లోకేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, కృష్ణ, బీఆర్‌ఎస్ నాయకులు రఘుపతిరెడ్డి, సోమిరెడ్డి, పాల్గొన్నారు.

అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందనేదీ..?

బోడుప్పల్: కౌన్సిల్‌లో తీర్మానం చేసిన పనులను వెంటనే పూర్తి చేయాలని 23వ డివిజన్ కార్పొరేటర్ రాసాల వెంకటేశ్‌యాదవ్ అన్నారు. పలు సమస్యలపై 23వ డివిజన్ కార్పొరేటర్ శుక్రవారం డీఈ శ్రీలతకు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలకవర్గం మూడేళ్లు పూర్తి చేసుకున్నా నగర పాలక సంస్థ పరిధిలో ప్రధాన రహదారులు అధ్వానంగా ఉన్నాయని, కాలనీల్లోని రోడ్లకు ప్యాచ్‌వర్క్ పనులు కూడా చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మూడేళ్లలో రూ.43 కోట్లతో 258 పనులకు కౌన్సిల్ తీర్మానం చేసినట్లు వెల్లడించారు. ఇవి పూర్తి కాలేదని, తీర్మానం చేసిన పనుల గురించి అధికారుల దృష్టికి తీసుకెళ్లగా స్పందన లేదన్నారు. 15 రోజుల్లో పనులు పూర్తి చేయపోతే రాస్తారోకోలు, నిరాహార దీక్షలు చేపడతామన్నారు. పోతుల మల్లేష్‌యాదవ్, పడతం లోకేష్, డివిజన్ అధ్యక్షుడు సుడి కృష్ణారెడ్డి, నాయకులు శ్రీకాంత్, బాలకృష్ణ పాల్గొన్నారు.

సమస్యలకు చెక్

మల్లాపూర్: నాచారం డివిజన్ పరిధిలోని శ్రీరామ్‌నగర్ కాలనీ సమస్యలను పరిష్కరిస్తానని జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్ అన్నారు. కాలనీవాసులు శుక్రవారం కార్పొరేటర్‌ను కలిసి పలు సమస్యలను విన్నవించారు. వెంటనే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. టేకులపల్లి రాంచందర్, భూపాల్‌రెడ్డి, బాబు, గౌస్, గవస్కర్, శ్రీనివాస్, యుసఫ్, కృష్ణ, నరేష్ ఉన్నారు.

సీసీ రోడ్డు వేయిస్తా

మల్లాపూర్: ఎస్వీనగర్, భవానీనగర్ రోడ్-5 వరకు త్వరలోనే భూగర్భ డ్రైనేజీ, సీసీ రోడ్డు వేయిస్తామని కాలనీవాసులకు మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల అన్నారు. కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కాలనీలో జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి శుక్రవారం ఆయన పర్యటించారు. ఏఈ స్రవంతి, వర్క్ఇన్‌స్పెక్టర్ భిక్షపతి, కాలనీ అధ్యక్షుడు నెమలి రవి, కాలనీవాసులు సానాల రవిచారి, దొడ్డి యాదగిరి, పీఆర్, ప్రవీణ్, రవి సాగర్, రఘు తదితరులు ఉన్నారు.

చిన్నారులూ.. బీకేర్‌ఫుల్

హబ్సిగూడ: విద్యార్థులు స్కూల్‌కు వెళ్లేటప్పుడు, ఇంటికి వచ్చేటప్పుడు వీధి కుక్కల పట్ల అప్రమత్తంగా ఉండాలని కార్పొరేటర్ కక్కిరేని చేతన హరీష్ అన్నారు. హబ్సిగూడ డివిజన్ రవీంద్రనగర్‌లోని సెయింట్ జోసెఫ్ స్కూల్‌లో కుక్కల నుంచి ఎలా తప్పించుకోవాలి అనే అంశంపై శుక్రవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. కుక్కలు రోడ్డుపై ఉన్నప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉప్పల్ సర్కిల్ డీసీ అరుణకుమారి, డీఈ చందన, స్కూల్ ప్రధానోపాధ్యాయులు థెరిస్సా, బీజేపీ నాయకులు సంజయ్ పటేల్, రవి తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం

రామంతాపూర్: చిన్న చెరువు సమీపంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో విశాలమైన ప్రాంగణంలో వెలసిన రమాసహిత సత్యనారాయణ స్వామి ఆలయం భక్తులకు కొంగు బంగారంగా నిలుస్తూ కోరిన కోరికలు నెరవేర్చే స్వామిగా ప్రసిద్ధి చెందారు. ఈ ఆలయానికి ప్రతిరోజూ వందలాది మంది భక్తులు నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చి స్వామివారిని దర్శించుకుంటారు.



విద్యుత్ దీపాలతో సత్యదేవుడి ఆలయం



ముఖద్వారం

ఆలయ చరిత్ర..

రమా సహిత సత్యనారాయణస్వామి వారి ఆలయం స్థాపన కోసం 1971 శెట్టి శివరాజయ్య అనే భూస్వామి ఆలయ నిర్మాణం కోసం 7,500 గజాల స్థలాన్ని అందజేశారు. అదే సంవత్సరం మే నెల 10వ తేదీన దేవస్థాన వ్యవస్థాపకులైన కోట్ల వెంకటరామిరెడ్డి స్థానిక పెద్ద మనుషులు, భక్తులతో కలిసి భూమిపూజ చేయడంతో దేవాలయ నిర్మాణం ప్రారంభమై 1974 మార్చి నెలలో పూర్తయ్యింది. అదే సంవత్సరం మార్చి 10వ తేదీన సత్యనారాయణ స్వామి వారి విగ్రహం ఏర్పాటు చేసి ఘనంగా బ్రహ్మోత్సవాలు నిర్వహించారు. ఆ రోజు నుంచి వివిధ దశల్లో ఆంజనేయస్వామి, నవగ్రహాలు, రమాదేవి, సంతోషిమాత, సాయిబాబా తదితర విగ్రహాలను ప్రతిష్ఠించారు.

బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం..

ప్రభుత్వ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధీనంలోని శ్రీరమా సహిత సత్యనారాయణ స్వామి దేవస్థానం 50 వసంతాల బ్రహ్మోత్సవాల వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశామని ఆలయ చైర్మన్ కోట్ల నర్సింహారెడ్డి, ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్ సత్యచంద్రారెడ్డి తెలిపారు. శనివారం నుంచి 10వ తేదీ శుక్రవారం వరకు బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహిస్తామని అన్నారు.

సెల్ టవర్‌ను తొలగించాలని వినతి

మేడిపల్లి: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 25వ డివిజన్ క్రాంతికాలనీలో ఏర్పాటు చేస్తున్న ఓ సెల్‌ఫోన్ టవర్ నిర్మాణాన్ని వెంటనే తొలగించాలని కోరుతూ కాలనీవాసులు శుక్రవారం కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్‌రెడ్డిని కలిసి ఫిర్యాదు చేశారు. స్పందించిన ఆయన సంబంధిత అధికారులను పిలిపించి మాట్లాడారు. 30 రోజుల్లో టవర్‌ను తొలగిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. కాలనీ అధ్యక్షుడు ముత్యాలు, కార్యదర్శి సంతోష్, ఇంటి యజమాని రాఘవేంద్రరెడ్డి, గణేష్, శ్రావణ్, శివరాజు, క్రిష్ణ, మల్లారెడ్డి, శ్రీను పాల్గొన్నారు.



కార్పొరేటర్ హరిశంకర్‌రెడ్డికి వినతి పత్రం అందజేస్తూ..

బీజేపీ సర్కార్‌ను గద్దెదించాలి



ధర్నాలో ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు

మల్కాజిగిరి: పేద ప్రజలకు గుదిబండగా మారిన బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు పిలుపునిచ్చారు. గ్యాస్ సిలిండర్ ధర పెంపును నిరసిస్తూ మల్కాజిగిరి సర్కిల్ బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పలుమార్లు గ్యాస్ సిలిండర్ ధర పెంచి పేద, మధ్యతరగతి ప్రజలపై భారాన్ని మోపారన్నారు. రాబోయే ఎన్నికల్లో కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రేమ్‌కుమార్, సునీతయాదవ్, మీనారెడ్డి, సబితాకిషోర్, జగదీష్‌గౌడ్, పిట్ల శ్రీనివాస్, సతీష్‌కుమార్, రాముయాదవ్, ఉపేందర్ రెడ్డి, ఎస్‌ఆర్ ప్రసాద్, నర్సింగ్‌రావు, సత్యమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికురాలి బ్యాగులోని నగల చోరీ

నాగోలు: ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న ఓ మహిళా హ్యాండ్ బ్యాగ్ నుంచి సుమారు రూ.2.50 లక్షల విలువచేసే 4 తులాల బంగారు పుస్తెల తాడు చోరీకి గురైన ఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాధితుల కథనం ప్రకారం వనస్థలిపురం ప్రాంతానికి చెందిన నీల అండాలు(63) తన భర్త విద్యాసాగర్‌తో కలిసి గురువారం వనస్థలిపురం నుంచి నాగోల్ మెట్రో స్టేషన్ వెళ్లేందుకు ఆర్టీసీ బస్సు ఎక్కారు. మార్గమధ్యలో అండాలు మెడ నుంచి పుస్తెల తాడు కిందపడిపోయింది. గమనించిన ఆమె కింద పడిపోయిన పుస్తెలతాడును తీసుకుని తన హ్యాండ్ బ్యాంక్‌లో పెట్టుకుంది. నాగోల్ మెట్రో స్టేషన్ వద్ద బస్సు దిగిన తర్వాత బ్యాగ్‌ని పుస్తెల తాడును తనిఖీ చేయగా పుస్తెల తాడు కనిపించలేదు. బస్సులో తన పక్కనే కూర్చున్న మహిళపై అనుమానంతో అండాలు దంపతులు శుక్రవారం రాత్రి ఉప్పల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు వారి కుమారుడు మల్లికార్జున్ తెలిపారు.

గాయపడ్డ వ్యక్తికి పరామర్శ

కుషాయిగూడ: రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ చర్లపల్లికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు విజయ్‌ని శుక్రవారం కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పరామర్శించారు. ఆందోళన చెందవద్దని, వైద్య సాయం అందేలా చూస్తానన్నారు. స్థానిక బీఆర్‌ఎస్ నేతలు నాగిళ్ల బాల్‌రెడ్డి, బొడిగె ప్రభుగౌడ్, గోపి, పాండు, శ్రీనివాస్ ఉన్నారు. అనంతరం సిల్వర్ వోక్ నుంచి ఆర్‌జీకే కాలనీ వరకు నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ పరిశీలించారు. పనుల్లో నాణ్యత పాటించాలన్నారు. అసౌకర్యం కలగకుండా పూర్తి చేయాలన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

కుషాయిగూడ: అనారోగ్యంతో మృతిచెందిన మీర్‌పేట్-హెచ్‌బీకాలనీ డివిజన్, భరత్‌నగర్‌కు చెందిన రిటైర్డ్ ఆర్మీ రంగారావు కుటుంబ సభ్యులకు బీఎల్‌ఆర్ ట్రస్టు చైర్మన్, బీఆర్‌ఎస్ సీనియర్ నేత బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు ట్రస్టు ప్రతినిధి గుమ్మడి జంపాల్‌రెడ్డి శుక్రవారం ఆర్థికసాయం అందజేశారు. స్పందించిన బీఎల్‌ఆర్ అంత్యక్రియల కోసం తన ట్రస్టు తరఫున ఆర్థిక సాయం అందజేసినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట రాంరెడ్డి, హరి, మనీష్ తదితరులు ఉన్నారు.

'భారతీయత అజేయం' పుస్తకావిష్కరణ



కాప్రా: తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో కమలానగర్‌లోని సీఐటీయూ కార్యాలయంలో స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు రచించిన భారతీయ అజేయం పుస్తకాన్ని శుక్రవారం ప్రముఖవక్త రచయిత, రాజకీయ విశ్లేషకులు తెలకపల్లి రవి ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిజమైన భారతీయతను ప్రజల్లోకి తీసుకెళ్లడం అత్యవసరం అన్నారు. ప్రముఖ రచయిత, విశ్లేషకులు పీఏ.దేవి, తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర కన్వీనర్ రాములు, మొదుగుపూలు ఎడిటర్ భూపతి వెంకటేశ్వర్లు, పీబీ.చారి, శివరామకృష్ణ, ప్రజాసంఘాల బాధ్యులు నర్సింహారావు, సత్యం, రాజన్న, జ్యోతి, శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ ధరలతో పేదలపై పెనుభారం



కొకూర్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న డీసీసీ అధ్యక్షుడు నందికంటి శ్రీధర్

డీసీసీ అధ్యక్షుడు నందికంటి శ్రీధర్

అల్వాల్: కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలు పెంచి ప్రజలపై పెనుభారం మోపిందని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ అన్నారు. ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలకు నిరసనగా శుక్రవారం కొకూర్‌లో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఆయన నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రూ.500లకే గ్యాస్ సిలిండర్ ఇస్తామని తెలిపారు. పార్టీ నాయకులు చంద్రశేఖర్, జీడీ.శ్రీనివాస్‌గౌడ్, టి.వెంకటేష్‌యాదవ్, నిమ్మ అశోక్‌రెడ్డి, బీకే.శ్రీనివాస్, సీఎల్.యాదగిరి, వీనస్‌మేరి, పద్మ, విజయ, భాగ్యమ్మ, నిర్మల, సుహాసిని తదితరులు పాల్గొన్నారు. అనంతరం కొకూర్‌లో ముగిసిన హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్రలో ఆయన పాల్గొన్నారు. శనివారం యాప్రాల్‌లో యాత్ర ప్రారంభం అవుతుందని తెలిపారు.

పేదలను దోచుకుంటున్న మోదీ ప్రభుత్వం

రామంతాపూర్: వంటగ్యాస్, సిలిండర్ ధరలను పెంచినందుకు నిరసనగా శనివారం కాంగ్రెస్ ఏ-బ్లాక్ అధ్యక్షుడు మందముల్ల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నేతలు, కార్యకర్తలు ఉప్పల్ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాని మోదీ ప్రభుత్వం పేదలను దోచుకుంటోందని, రెండేళ్లగా వంట గ్యాస్ ధరలను పెంచుతూనే ఉన్నారన్నారు. వెంటనే గ్యాస్ ధరలు తగ్గించకపోతే పెద్దఎత్తున ఆందోళనకు దిగుతామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రతినిధులు మేకల శివారెడ్డి, మహ్మద్ తోఫిక్, కంది ఆగిరెడ్డి, కృష్ణారెడ్డి, కృష్ణ ముదిరాజ్, పసుల ప్రభాకర్‌రెడ్డి, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.



ఉప్పల్ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తూ..

పెండింగ్ పీఆర్సీ అమలు చేయాలి

రామంతాపూర్: ఉప్పల్ విద్యుత్ కార్యాలయం ఎదురుగా శనివారం విద్యుత్ ఉద్యోగుల సంఘాల ఆధ్వర్యంలో పీఆర్సీ అమలు చేయాలని, ఓల్డ్ పెన్షన్ స్కీమ్ పునరుద్ధరించాలని శనివారం ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నేతలు మాట్లాడుతూ.. ఆర్టిజన్లకు సర్వీస్ రూల్స్ చేయాలని, విద్యార్హతలను బట్టి వాళ్లకు పదోన్నతులు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నేతలు సూర్యనారాయణ, నిరంజన్‌రెడ్డి, జాంగీర్, రాజశేఖర్, సాంబశివరావు, సత్తమ్మ, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

6వ రోజు రిలే నిరాహార దీక్ష



బోడుప్పల్: వక్ఫ్ బోర్డు బాధితుల సమస్యను పరిష్కరించాలని కోరుతూ జేఏసీ ఆధ్వర్యంలో ఆర్‌ఎస్‌ఎస్ కాలనీలో 6వ రోజు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. దీక్షలో శరత్ చంద్రారెడ్డి, కృష్ణవేణి, రామకృష్ణ, భాస్కర్ కూర్చోగా వారికి కాలనీవాసులు, బీజేపీ నేతలు సంఘీభావం ప్రకటించారు. బీజేపీ కాలనీ అధ్యక్షుడు గోనె శ్రీనివాస్, కార్పొరేటర్ కుంభం కిరణ్‌కుమార్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి దేవరకొండ వెంకటచారి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుల నుంచి రక్షించడంలో సీపీఆర్ కీలకం

రామంతాపూర్: అనుకోని ఘటనలు, ప్రమాదాలు జరిగిన సమయంలో గుండె స్తంభించి, శ్వాసతీసుకోవడం సమస్యగా మారినప్పుడు వారిని కాపాడేందుకు సీపీఆర్ కీలకంగా మారుతుందని ఉప్పల్ సీఐ గోవింద్‌రెడ్డి అన్నారు. అకస్మాత్తుగా వచ్చే గుండెపోటుల నుంచి రక్షించే సీపీఆర్‌పై ఉప్పల్ పోలీసులకు, ప్రజలకు ఉప్పల్‌లోని మేకల భారతి గార్డెన్‌లో రాష్ట్ర పోలీస్ రోడ్డు సేఫ్టీ, జీవీకే ఈఎంఆర్‌ఐల ఆధ్వర్యంలో శనివారం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుకోని ఘటనలు, ప్రమాదాలు జరిగినప్పుడు సీపీఆర్ కీలకంగా పనిచేస్తుందన్నారు. రోడ్డు సేఫ్టీ ఆర్ఐ ప్రతాప్, డాక్టర్ జావీద్, ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ సీఐ నాగార్జున, ఉప్పల్ ట్రాఫిక్ సీఐ పార్థసారథి, వెంకట్‌రెడ్డి, మైబెల్లి, శంకర్ తదితరులు ఉన్నారు.



మెరుగైన సేవలు అందించండి

మల్కాజిగిరి: ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ భగత్‌సింగ్‌నగర్ బస్తీ దవాఖానా వైద్యులు, సిబ్బందికి సూచించారు. బస్తీ దవాఖానాలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, రోగుల సంఖ్య, ఇతర వివరాలను శుక్రవారం తెలుసుకున్నారు. అలసత్వం లేకుండా సిబ్బంది సేవలు అందించాలని సూచించారు. మెడికల్ ఆఫీసర్ కపూర్, సాగరిక,'సముద్ర తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోండి

మేడిపల్లి: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి తెలిపారు. కార్పొరేషన్ పరిధి 20వ డివిజన్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో కమిషనర్ రామకృష్ణారావు, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్‌గౌడ్, కార్పొరేటర్ కొడె పోచయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దశలవారీగా సమస్యలకు పరిష్కారం

కుషాయిగూడ: డివిజన్ పరిధిలోని లక్ష్మీనగర్ కాలనీలోని సమస్యలకు దశలవారీగా పరిష్కరిస్తామని కార్పొరేటర్ ప్రభుదాస్ అన్నారు. కాలనీలోని సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లగా శుక్రవారం ఆయా విభాగాల అధికారులు, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కాలనీలో తాగునీరు, డ్రైనేజీ సమస్యలను ఆయనకు వివరించారు. సంబంధిత అధికారులతో మాట్లాడిన కార్పొరేటర్ సమస్యలకు గల కారణాలను గుర్తించి వాటికి పరిష్కార మార్గాలు చూపాలని సూచించారు. ఏఈ స్రవంతి, వర్క్ ఇన్‌స్పెక్టర్ చారి, కాలనీ అధ్యక్షుడు కాలనీవాసులు రామ్మోహన్‌రావు, కృష్ణమోహన్, కోటిరెడ్డి, రాంరెడ్డి, బీఎస్‌ఆర్ మూర్తి, బి.శ్రీనివాస్‌రెడ్డి, యాదవరెడ్డి, కామేశ్వరరావు, రాజేశ్వరరావు, సబ్బారెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కార్పొరేటర్ ప్రభుదాస్

పేదల సంక్షేమానికి ఎన్నో సంక్షేమ పథకాలు

మల్లాపూర్: పేద ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి అన్నారు. నాచారం హెచ్‌ఎంటీనగర్ బిల్డింగ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కంటి పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన వారికి కంటి అద్దాలు అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాలనీవాసులు భాస్కర్‌రావు, కోటేశ్వర్‌రావు, జనార్దన్‌రావు, కిరణ్, యాదగిరిరెడ్డి, నరసింహ, బీఆర్‌ఎస్ నేతలు సాయిజెన్ శేఖర్, మేకల ముత్యంరెడ్డి, సుగుణాకర్‌రావు, కట్ట బుచ్చన్న, శ్రీరామ్ సత్యనారాయణ, రామకృష్ణ పాల్గొన్నారు.